# మోసకారి ఈటల రాజేందర్‌ను నమ్మొద్దు

- ఈటల అరాచకాలను గడప గడపకూ ప్రచారం చేస్తాం
- దళితులపై అక్రమ కేసులు పెట్టించి జైల్లో పెట్టాడు
- గజ్వేల్‌లో బాధితుల ఆధ్వర్యంలో త్వరలోనే బస్సుయాత్ర
- గజ్వేల్ ప్రజలు ఆలోచించాలె
- ఈటల ఓటమే లక్ష్యంగా పనిచేస్తాం
- ఈటల దళిత బాధితుల సంఘం హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు తిప్పరపు సంపత్



సిద్దిపేట జిల్లా గజ్వేల్‌లో మీడియాకు ఈటల రాజేందర్ అరాచకాలపై ముద్రించిన కరపత్రాలను చూపిస్తున్న బాధితులు

గజ్వేల్, అక్టోబర్ 28: మోసకారి ఈటల రాజేందర్ దళితవాడలకు వస్తే తరిమి కొట్టాలని, ఆయన చెప్పే మాటలను ప్రజలు నమ్మొద్దని, 17 దళిత కుటుంబాలపై అక్రమంగా కేసులు పెట్టించి ఇబ్బందులకు గురిచేసిన ఈటల ఓటమే లక్ష్యంగా తాము ప్రచారం చేస్తామని ఈటల రాజేందర్ దళిత బాధితుల సంఘం హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు తిప్పరపు సంపత్ అన్నారు. శనివారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీజేపీ నేత ఈటల రాజేందర్ పైకి కనిపించేంత మంచి మనిషి కాదని, లోపల మరో దుర్మార్గుడు దాగి ఉన్నాడని ఆరోపించారు. గజ్వేల్ నియోజకవర్గ ప్రజలు ఈటలను నమ్మి ఓట్లు వేయొద్దని విజ్ఞప్తి చేశారు. 17 దళిత కుటుంబాలపై అక్రమ కేసులు పెట్టించి మా జీవితాలను నాశనం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. గజ్వేల్, హుజురాబాద్ రెండు ప్రాంతాల్లో ఆయన అరాచకాలు, హత్యా రాజకీయాలపై గ్రామాల్లో గడప గడపకూ తిరిగి ప్రజలకు తెలియజేస్తామన్నారు. త్వరలోనే బస్సుయాత్ర చేపట్టి ఆయన దళితులకు చేసిన అన్యాయాలపై ప్రజలకు వివరిస్తామని పేర్కొన్నారు. హుజురాబాద్‌లో ఎన్నో కుటుంబాలను చిన్నాభిన్నం చేసి అక్రమ కేసులతో నెలల తరబడి జైల్లో పెట్టించారన్నారు. హుజురాబాద్‌లో గ్రామ గ్రామానా ఆయన బాధితులు ఉన్నారని, ఈటల రాజేందర్ అక్రమ ఆస్తులపై సీబీఐ విచారణ జరిపించాలని కోరితే తమపై కేసులు పెట్టించి 62రోజుల పాటు జైలుకు పంపారని ఆరోపించారు. ఉప ఎన్నికల్లో హుజురాబాద్ ప్రజలను మోసం చేసిన నీవు, ఏ ముఖం పెట్టుకొని గజ్వేల్‌కు పోతున్నావని ప్రశ్నించారు. అక్రమంగా పెట్టించిన కేసులు, వేధింపులపై తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈటల రాజేందర్‌ను ఓడించడమే లక్ష్యంగా రెండు ప్రాంతాల్లో పనిచేస్తామని, ఆయన్ని రాజకీయంగా బొందపెట్టడమే తమ కర్తవ్యమని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు మోసం చేసి మతతత్వ పార్టీలో చేరిన ఆయనకు ప్రజలు తగిన సమయంలో బుద్ధి చెప్పాలన్నారు. బీసీ అనే ముసుగులో రాజకీయంగా ఎదుగుతూ అందరినీ మోసం చేస్తున్న రాజేందర్‌పై పోరాటం ఆగదన్నారు. కొడుకు, కూతురులకు రెడ్డి సామాజిక వర్గంతో సంబంధాలు తెచ్చుకున్న ఆయన బీసీ ఎలా అవుతాడని ప్రశ్నించారు. గజ్వేల్ ప్రజలను ఓటు అడిగే నైతిక హక్కు అయనకు లేదని విమర్శించారు. ప్రవీణ్‌యాదవ్ అనే వ్యక్తిని హత్య చేయించింది ఈటల రాజేందర్ అని ఆరోపించారు. తమపై నమోదు చేసిన కేసులు ఎత్తి వేయాలని కోరారు. సమావేశంలో జానీ, కదిరె రమేశ్, దాట్ల ప్రవీణ్, రాజేశ్వర్‌రావు, శైలజ, దేవి తదితరులు పాల్గొన్నారు.

# తొమ్మిదేండ్లలో వంద ఏండ్ల అభివృద్ధి

- మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి
- బీఆర్‌ఎస్‌లో చేరిన బీజేపీ సీనియర్ నాయకులు



మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరిన నార్సింగి మండల బీజేపీ నాయకుడు వేణు తదితరులు

చేగుంట, అక్టోబర్ 28: తెలంగాణ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి బీఆర్‌ఎస్‌లో ఇతర పార్టీల నాయకులు చేరుతున్నారని, తొమ్మిది ఏండ్లలో వంద ఏండ్ల అభివృద్ధిని ముఖ్యమంత్రి కేసీఆర్ చేసి చూపారని మెదక్ ఎంపీ, దుబ్బాక బీఆర్‌ఎస్ అసెంబ్లీ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. దుబ్బాక బీఆర్‌ఎస్ క్యాంప్ కార్యాలయంలో శనివారం నార్సింగికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు వేణుతోపాటు పలువురు పార్టీకి రాజీనామా చేసి, ఎంపీ సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎంపీ ప్రభాకర్‌రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ దేశంలోనే నంబర్‌వన్‌గా ఎదిగిందన్నారు. అభివృద్ధి లేని గ్రామం లేదు. సంక్షేమ పథకం అందుకోని ఇల్లు లేదన్నారు. కారు గుర్తుకు ఓటేసి మళ్లీ బీఆర్‌ఎస్‌కు భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో నార్సింగి జడ్పీటీసీ బాణాపురం కృష్ణారెడ్డి, బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మైలరాం తదితరులు పాల్గొన్నారు.




బీఆర్‌ఎస్ గ్రామ కమిటీతో మండల నాయకులు

## రెడ్డిపల్లి బీఆర్‌ఎస్ గ్రామ కమిటీ ఏకగ్రీవం

చేగుంట, అక్టోబర్ 28: రెడ్డిపల్లి బీఆర్‌ఎస్ యూత్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు రంగయ్యగారి రాజిరెడ్డి, ఇబ్రహీంపూర్ సొసైటీ వైస్ చైర్మన్ పట్నం తానీషా తెలిపారు. చేగుంట మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో శనివారం బీఆర్‌ఎస్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వారిలో గర్థాస్ రామారా వు, ఇల్టం జగతి, బోండ్ల నర్సింహులు, శంబుని బాలరాజు, తీగుళ్ల శ్రీనివాస్, బక్కని కిష్టయ్య, తిగుళ్ల సిద్ధిరాములు, పెద్ద రమేశ్, ముప్పిడి రాములు, తలారి రవి, భిక్షపతి, తోట స్వామి, చిన్నశాని సిద్ధిరాములు, మస్తాన్, ఇల్టం సలేమాన్ ఉన్నారు.

# కేసీఆర్‌కు కానుకగా భారీ మెజార్టీ ఇవ్వాలి

మనోహరాబాద్, అక్టోబర్ 28: అసెంబ్లీ ఎన్నికల్లో గజ్వేల్ నుంచి మూడోసారి పోటీ చేస్తున్న సీఎం కేసీఆర్‌కు కానుకగా భారీ మెజార్టీని ఇవ్వాలని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు ర్యాకల శేఖర్‌గౌడ్, బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పురం మహేశ్ ముదిరాజ్ అన్నారు. శనివారం మనోహరాబాద్ మండలం చెట్లగౌరారంలో ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. సంక్షేమ పథకాల్లో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. విద్య, వైద్య రంగాలకు పెద్దపీట వేశారన్నారు. ప్రచారంలో సీఎం కేసీఆర్ సేవాదల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహిపాల్‌రెడ్డి, వైస్ ఎంపీపీ విఠల్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి, రైతు బంధు మండల కో ఆర్డినేటర్ యంజాల సుధాకర్‌రెడ్డి, సర్పంచ్ నర్సయ్య, ఉప సర్పంచ్‌లు శ్రీహరిగౌడ్, ధర్మేందర్, నవీన్, గ్రామ కమిటీ అధ్యక్షుడు రమేశ్, యూత్ అధ్యక్షుడు రాహుల్‌రెడ్డి, కుమ్మరి సంఘం మండల అధ్యక్షుడు దశరథ, నాయకులు మెట్టు సుధాకర్‌రెడ్డి, నరేన్‌రెడ్డి, పెంటాగౌడ్, ఆంజనేయులు, మహబూబ్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, జగన్‌రెడ్డి, నర్సింహారెడ్డి, నర్సింలు, గణేశ్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



మనోహరాబాద్ మండలం చెట్లగౌరారంలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు



లింగారెడ్డిపేటలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ప్రత్యేకాధికారి

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

మనోహరాబాద్, అక్టోబర్ 28: ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేకాధికారి కృష్ణమూర్తి సూచించారు. మనోహరాబాద్ మండలం లింగారెడ్డిపేట, కూచారం గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం ప్రారంభించారు. రైతులందరూ దళారులను నమ్మకుండా కొనుగోలు కేంద్రాల్లోనే తమ ధాన్యాన్ని విక్రయించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం పెంటాగౌడ్, ఏవో స్రవంతి, ఏఈవోలు సచిన్, నరేందర్ రైతులు పాల్గొన్నారు.

## భెల్‌లో మాస్టర్స్ అథ్లెటిక్స్ జిల్లాస్థాయి సెలక్షన్స్

రామచంద్రాపురం, అక్టోబర్ 28: భెల్‌లోని హాకీ మైదానంలో ఆదివారం జిల్లాస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ నిర్వహిస్తామని మాస్టర్స్ అథ్లెటిక్స్ జిల్లా అధ్యక్షుడు ఫహీమ్‌ఇక్బాల్ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మాస్టర్స్ అథ్లెటిక్స్‌లో 30 నుంచి 90 ఏండ్ల వయస్సు వారు పాల్గొనవచ్చని తెలిపారు. మాస్టర్స్ అథ్లెటిక్స్‌లో హ్యామర్‌త్రో, జావెలింగ్‌త్రో, డిస్కస్‌త్రో, లాంగ్‌జంప్, ట్రిబుల్‌జంప్, రన్నింగ్ తదితర క్రీడలను నిర్వహిస్తామన్నారు. ఎంట్రీ ఫీజు రూ.200 ఉంటుందని, జిల్లాస్థాయిలో ఆసక్తి ఉన్న క్రీడాకారులు ముందుగా పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు సెలక్షన్స్ ఉంటాయని, జిల్లాస్థాయిలో ఎంపికైన క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో ఆడుతారని తెలిపారు. మాస్టర్స్ అథ్లెటిక్స్ క్రీడలకు రాష్ట్ర గౌరవ అధ్యక్షుడిగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి వ్యవహరిస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శి సామ్యూల్, కోశాధికారి గంగాధర్‌రెడ్డి, సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాలయ్య, సభ్యులు నరేందర్‌రెడ్డి, రాఘవ, భాస్కర్‌రావు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆందోల్ బీజేపీ ఆగమాగం

- మొదటి లిస్టులో పేరు రాకపోవడంతో బాబుమోహన్ అసంతృప్తి
- పోటీకి, ప్రచారానికి దూరంగా ఉంటానని ప్రకటన
- బాబుమోహన్ వ్యాఖ్యలతో అందోల్ బీజేపీలో కలకలం

అందోల్, అక్టోబర్ 28: ఇప్పటికే గ్రూపు తగాదాలతో సతమతమవుతున్న అందోల్ నియోజకవర్గ బీజేపీలో ఇప్పుడు బాబుమోహన్ వ్యాఖ్యలు కలకలం రేపాయి. మాజీ మంత్రి, బీజేపీ సీనియర్ నాయకుడు బాబుమోహన్ శనివారం హైదరాబాద్‌లో చేసిన వ్యాఖ్యలు అందోల్ నియోజకవర్గ బీజేపీకి ఇబ్బందికరంగా మారాయి. హైదరాబాద్ ప్రెస్‌క్లబ్ వేదికగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ అధ్యక్షుడిపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేయడంతో ఇక ఆయన పార్టీలో ఉండరు కావచ్చని కార్యకర్తలు అనుకుంటున్నారు. మంత్రిగా, ఎమ్మెల్యేగా పనిచేసిన తనలాంటి సీనియర్ నాయకుడికి మొదటి లిస్టులో టికెట్ రాకపోవడం తీవ్రంగా బాధించిందన్న బాబుమోహన్, ఈ విషయంపై అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు బండి సంజయ్‌లకు ఫోన్ చేసినా ఎలాంటి స్పందన లేకపోవడంతో మనస్తాపానికి గురైనట్లు చెప్పడంతో ఇక ఆయనకు టికెట్ రాదని క్యాడర్ అనుకుంటున్నది. ఎన్నికల్లో బాబుమోహన్‌కు మొండిచెయ్యి అని కొందరు..? తండ్రి, కుమారుడికి మధ్య టికెట్ పంచాయితీ నడుస్తున్నదని సోషల్ మీడియాలో మరికొందరు ప్రచారం చేస్తున్నారు. ప్రచారానికి, పార్టీ నిర్వహించే అన్ని కార్యక్రమాలకు దూరంగా ఉంటానని, ఇకపై పార్టీలో ఉంటానో..? ఉండనో..? అది అధిష్టానం స్పందన బట్టి ఉంటుందని బాబుమోహన్ చేసిన వ్యాఖ్యలు నియోజకవర్గంలో పార్టీ శ్రేణులను గందరగోలానికి గురిచేశాయి. ఇప్పటికే నియోజకవర్గంలో బాబుమోహన్ వర్సెస్ మాజీ జడ్పీ చైర్మన్ బాలయ్య గ్రూపులుగా విడిపోయి పార్టీ క్యాడర్ పనిచేస్తున్నది.

## రూ.1.20 లక్షలు నగదు పట్టివేత



నగదు స్వాధీనం చేసుకుంటున్న పోలీసులు

పెద్దశంకరంపేట, అక్టోబర్ 28: ఒక వాహనంలో తరలిస్తున్న రూ.1.20 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు పెద్ద శంకరంపేట ఎస్సై బాలరాజు తెలిపారు. పెద్దశంకరంపేట మండలంలోని కోల్లపల్లి సాత టోల్ ప్లాజా వద్ద ఏర్పాటు చేసిన పోలీస్ చెక్‌పోస్ట్ సమీపంలో శనివారం వాహనాలు తనిఖీ చేస్తుండగా పట్టుబడినట్లు పేర్కొన్నారు. ఎన్నికల దృష్ట్యా ప్రతీ వాహనాన్ని తనిఖీ చేస్తున్నామన్నారు. ఎవరైనా వాహనంలో ప్రయాణించేటప్పుడు కేవలం రూ.50 వేలు మాత్రమే ఉండాలని, అంతకు పైగా ఉంటే కేసులు నమోదు చేస్తామని ఆయన తెలిపారు.